

బాలల
అక్టోబరు 2017
చంద్రప్రభ
మాసపత్రిక
రూ. 20/-
శ్రీమతి రావినూతల సువర్నాకన్నన్‌గారి
అద్భుత సీరియల్ స్వర్ణసింహాసనం

# స్వర్ణ పుష్పాలు

తాము ఉంటున్న ఊళ్లో బతుకు తెరువుకు మార్గం లేక పొరుగూర్లో అవకాశం ఏమన్నా ఉంటుందేమో అని కాలినడకన అడవి దారి గుండా ప్రయాణించసాగాడు అజేయుడు, కార్తీకుడు, వాళ్లిద్దరూ ప్రాణ స్నేహితులు.

కొంత దూరం ప్రయాణించాక వాళ్లిద్దరుకు రెండు స్వర్ణపుష్పాలు దొరికాయి. వాళ్లు చెరొకటి తీసుకుని ఇంటిదారి పట్టారు ఆనందంగా. ఒక ఆర్నెల్లు గడిచాక బతుకు తెరువు వెతుక్కోడానికి బయల్దేరుతూ కార్తికేయుడిని కలుపుకెళదామని వాళ్ళింటికెళ్లాడు అజేయుడు. అయితే అక్కడి వాతావరణం చూసి అవాక్కయ్యాడు. కార్తికేయుడు చక్కటి ఇల్లు కట్టుకోవడమే కాకుండా ఒక కిరాణాషాపు పెట్టుకుని సుఖంగా వున్నాడు. అజేయుడు కార్తికేయుడి ఉన్నతికి కారణం అడిగాడు.

“ఆ రోజు దొరికిన స్వర్ణపుష్పం అమ్మి చాలా అభివృద్ధి చెందాను. అంతేకాదు వచ్చిన లాభంతో రెండు స్వర్ణసుష్పాలు చేయించుకున్నాను. నీ సంగతేమిటి?” అని అడిగాడు.

“నేను స్వర్ణపుష్పంతో అడుగుపెట్టంగానే మా ఆవిడ దాన్ని వెంటనే అమ్మి తనక్కావలసిన నగలు చేయించుకుంది. అది అలంకరించుకుని ఆనందించడానికి తప్ప ఏ విధంగానూ ఉపయోగపడలేదు. నేనా మా ఆవిడను ఎదిరించడంలో అశక్తుడనయ్యాను. అందుకే ఏదైనా పని దొరుకుతుందేమోనని పట్నం పోతున్నాను” అన్నాడు దిగులుగా.

“నువ్వు నా స్నేహితుడివి నేను నీకు సహాయం చేస్తాను. కొద్ది డబ్బు ఇస్తాను దాంతో వ్యాపారం చేయి లాభాలొచ్చాక మాత్రం నా డబ్బు నాకు తిరిగిచ్చేయాలి సుమా” అన్నాడు.

స్నేహితుడిని గట్టిగా ఆలింగనం చేసుకున్నాడు అజేయుడు.

– ప్రతాప వెంకట సుబ్బారాయుడు.